TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య   సంపుటి 1  సంచిక 20   ప్రింటర్ : గుండూర్ శ్యామ్ .  శుక్రవారం 05 డిసెంబర్ 2025  వెల 4:00

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

## - డిసెంబర్ 10 నుంచి 13 వరకు అందరికీ ఉచిత ప్రవేశం

**హైదరాబాద్, సెప్టెంబర్ 04 (నిజాయితి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మహేశ్వరం, మిరా?న్‌పేటలో నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు ప్రజలకు శుభవార్త. డిసెంబర్ 10 నుంచి 13 వరకు సామాన్యులకు ఉచిత ప్రవేశం కల్పించారు. భవిష్యత్ ప్రాజెక్టుల సెషన్లు, ప్రభుత్వ స్టాల్స్‌ను ప్రజలు వీక్షించవచ్చు. కీరవాణి సంగీత కచేరి వంటి సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయి. ప్రజల సౌలభ్యం కోసం ఎంజీబీఎస్, జేబీఎస్, కూకట్‌పల్లి, చార్మినార్ వంటి ప్రధాన కేంద్రాల నుంచి ఉచిత బస్సులను ఏర్పాటు చేశారతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం, మిరా?న్‌పేటలో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ - 2025' ను నిర్వహించడానికి సర్వం సిద్ధం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ఈ సదస్సును దావోస్ సమ్మిట్ తరహాలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సదస్సు ద్వారా తెలంగాణ తన బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచానికి చాటి చెప్పాలని.. భవిష్యత్ అభివృద్ధికి ప్రాజెక్టులు, వ్యూహాలను రూపొందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సమ్మిట్ డిసెంబర్ 8న ప్రారంభమవుతుంది. ప్రపంచవ్యాప్తంగా 500 కంటే ఎక్కువ పెద్ద కంపెనీలు, 2,000 పైగా వ్యాపారవేత్తలు, అంతర్జాతీయ నాయకులు, నిపుణులు ఈ సదస్సుకు హాజరవుతారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ సదస్సులో జరిగే ముఖ్య కార్యక్రమాల్లో.. రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దే మెగా ప్రాజెక్టులు, పారిశ్రామిక విధానాలు, మౌలిక సదుపాయాల గురించి నిపుణులతో లోతైన చర్చా గోష్ఠులు ఉంటాయి. ప్రభుత్వ శాఖల పనితీరు, ప్లాన్లు, పథకాలను వివరించే స్టాల్స్ ఏర్పాటు చేస్తారు. వివిధ రంగాల నిపుణులతో ముఖా ముఖి సంభాషణలు, చర్చా వేదికలు ఉంటాయి.ప్రపంచ స్థాయి ప్రతినిధులను ఆహ్వానిస్తున్న ఈ సదస్సులో భారత భిన్న సాంస్కృతిక, కళారూపాలతో అతిథులను అలరించనున్నారు. ముఖ్యంగా.. ఆస్కార్ అవార్డు గ్రహీత, ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి డిసెంబర్ 8న ప్రారంభోత్సవంలో 90 నిమిషాల పాటు తన సంగీత కచేరితో అతిథులను అలరించనున్నారు.ప్రముఖ వీణా




విద్వాంసురాలు జయలక్ష్మీ వీణా కార్యక్రమం, కళాకృష్ణ ఆధ్వర్యంలో పేరణి నాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. అలాగే.. ప్రఖ్యాత ఇంద్రజాల మాంత్రికుడు సామల వేణు తన ప్రదర్శనతో ప్రేక్షకులను ఆకట్టుకోనున్నారు. రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించేలా కొమ్ము కోయ, బంజారా, కోలాటం, గుస్సాడి, ఒగ్గు డోలు, మహిళల డప్పులు, పేరణి నృత్యం, బోనాల కోలాటం వంటి ప్రజా కళారూపాలతో అతిథులను ఆత్మీయంగా ఆహ్వానించనున్నారు.ఈ సందర్భంగా.. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు శుభవార్త చెబుతూ.. డిసెంబర్ 10 నుంచి 13 వరకు ఈ సమ్మిట్‌కు సామాన్యులకు సైతం ఉచిత ప్రవేశం కల్పించింది. ఈ తేదీల్లో ప్రజలందరూ ఈ వేడుకలను సందర్శించవచ్చు. ఈ నాలుగు రోజులు రోజంతా మ్యూజికల్ ఆర్కెస్ట్రా నిర్వహిస్తారు. సామాన్యుల సౌలభ్యం కోసం, ప్రభుత్వం ప్రతిరోజూ ఎంజీబీఎస్ జేబీఎస్ కూకట్‌పల్లి, చార్మినార్, ఎల్‌బీ నగర్ వంటి ముఖ్య ప్రాంతాల నుండి ప్రత్యేక ఉచిత బస్సు సేవలను ఏర్పాటు చేసింది. ఈ సౌకర్యంతో ప్రజలు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమ్మిట్‌ను సందర్శించవచ్చు.

# పంచాయతీ పోరులో విషాదాలు

## - తల్లీకూతుళ్ల పోటీ.. తల్లి ఆత్మహత్య

**- పంచాయతీ ఎన్నికల గొడవలతో అభ్యర్థి ఆత్మహత్య, మరొకరి ఆత్మ హత్యాయత్నం**
**- తొలి విడతలో కాంగ్రెస్ మద్దతుదారుల ఏకగ్రీవాల హవా**
**- ఒకే పదవి కోసం బరిలో నిలిచిన అన్న, చెల్లెలు, తోడికోడళ్లు**
**- కొన్నిచోట్ల వేలంపాటలు, ఎన్నికల బహిష్కరణలు, పత్రాల చోరీ**
**- నామినేషన్ తిరస్కరణకు గురైన మహిళ నిరసన**
**- తెలంగాణలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికలు పలుచోట్ల ఉద్రిక్తతలకు, విషాదాలకు దారితీస్తున్నాయి.**



**చిట్యాల/ నల్గొండ, , సెప్టెంబర్ 04 (నిజాయితి) :** నామినేషన్ల విషయంలో తలెత్తిన కుటుంబ కలహాలు ప్రాణాల మీదకు తెస్తున్నాయి. నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఏపూరులో ఒకే వార్డు నుంచి తల్లి, కూతురు నామినేషన్లు వేయగా, ఈ విషయమై ఇంట్లో జరిగిన గొడవతో తల్లి మందుల లక్ష్మమ్మ (40) ఆత్మహత్య చేసుకున్నారు. అయితే, కడుపునొప్పి భరించలేకే ఆమె చనిపోయిందని భర్త పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం. ఇలాంటి ఘటనే వికారాబాద్ జిల్లాలోనూ చోటుచేసుకుంది. వార్డు మెంబర్‌గా నామినేషన్ వేసినందుకు భర్త మందలించడంతో లక్ష్మి అనే మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించారు.మరోవైపు, తొలివిడత పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాల విషయంలో అధికార కాంగ్రెస్ హవా కొనసాగుతోంది. ఖమ్మం జిల్లాలో ఏకగ్రీవమైన 20 పంచాయతీల్లో 19 కాంగ్రెస్ మద్దతుదారులకే దక్కాయి. నల్లగొండలో 20కి 17, సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించే కొడంగల్ నియోజకవర్గ పరిధిలో 13 పంచాయతీలు కాంగ్రెస్ మద్దతుదారుల ఖాతాలో చేరాయి. మాజీ సీఎం కేసీఆర్ దత్తత గ్రామాలైన ఎర్రవల్లి, నరసన్నపేట కూడా ఏకగ్రీవమయ్యాయిఈ ఎన్నికలు కొన్ని కుటుంబాల్లో బంధాలను కూడా పరీక్షిస్తున్నాయి. జగిత్యాల జిల్లా గుమ్లాపూర్‌లో సర్పంచ్ పదవికి అన్న, చెల్లెలు పోటీ పడుతుండగా, మంచిర్యాల జిల్లా అల్లీపూర్‌లో తోడికోడళ్లు ప్రత్యర్థులుగా బరిలో నిలిచారు.ఇక, వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలో ఏకంగా నాలుగు పంచాయతీలకు సంబంధించిన నామినేషన్ పత్రాలను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. కొన్నిచోట్ల సర్పంచ్ పదవులను వేలం వేస్తుండగా, మరికొన్ని గ్రామాల్లో రిజర్వేషన్లపై నిరసనగా ఎన్నికలను బహిష్కరిస్తున్నారు. ఓటు హక్కు కోసం హైకోర్టుకు వెళ్లి నామినేషన్ వేసిన మహిళ అభ్యర్థిత్వాన్ని అధికారులు తిరస్కరించడంతో ఆమె రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మొత్తంగా పంచాయతీ ఎన్నికల ప్రక్రియ రకరకాల పరిణామాలతో కొనసాగుతోంది.

# చికిత్స కోసం బాబా దగ్గరకు వెళ్తూ

# అతనితోనే ప్రేమలోపడి

## ఆత్మహత్య వరకు వెళ్లిన యువతి

**కుకునూరుపల్లి / సిద్దిపేట, సెప్టెంబర్ 04 (నిజాయితి) :**
ఆప్రేమించిన వ్యక్తి మరణాన్ని తట్టుకోలేక.. సిద్దిపేట జిల్లాలో ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. ఇంటర్మీడియెట్ చదివి ప్రస్తుతం ఇంటి వద్దే కూలీ పనులు చేస్తున్న శ్రావణి (18), తాను ప్రేమించిన మహేశ్ అనే వ్యక్తి కామెర్ల వ్యాధితో మరణించడంతో తీవ్ర మనస్తాపానికి గురైంది. ఆ బాధ భరించలేక.. ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ప్రాణాలు తీసుకుంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ప్రాణంగా ప్రేమించిన వారు దూరమైతే ఆ బాధ తట్టుకోవడం చాలా కష్టం. ప్రేమించిన వారు చనిపోతే వారు లేని లోకంలో బతకలేక.. ప్రాణాలు తీసుకున్న వారు ఎందరో. తాజాగా ప్రేమించిన వ్యక్తి మరణించడంతో ఆ బాధ తట్టుకోలేకపోయిన ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. ఈ విషాదకర సంఘటన సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలంలో చోటుచేసుకుంది.శ్రావణి(18) అనే యువతి ఇంటర్మీడియెట్ వరకు చదువుకుంది. ఆపై చదువు మానేసి ఇంటి వద్ద ఉంటూ కూలీ పనులకు వెళ్తుంది. ఈక్రమంలో ఆమె కుటుంబ సభ్యులకు అనారోగ్యం వచ్చినప్పుడు, దౌల్తాబాద్ మండలం మల్లేశంపల్లికి చెందిన కుమ్మరి మహేశ్ అలియాస్ రహీం బాబా వద్దకు వెళ్లేవారు. అలా వెళ్తున్న సమయంలోనే శ్రావణికి మహేశ్‌తో పరిచయం ఏర్పడింది. అది కాస్త ప్రేమగా మారింది. వీరి ప్రేమాయణం ఇలా సాగుతుండగా.. ఈ సంవత్సరం, నవంబర్ 30న మహేశ్ కామెర్ల వ్యాధితో మరణించాడు.మహేశ్ మరణం తర్వాత శ్రావణి మానసికంగా కుంగిపోయింది. నిత్యం బాధపడుతూ ఉండేది. ఇది గమనించిన ఆమె తండ్రి శంకర్.. ఎందుకు అలా ఉన్నావని శ్రావణిని ప్రశ్నించగా.. అసలు విషయం బయటపడింది. తాను మహేశ్‌ను ప్రేమించానని, అతన్నే పెళ్లి చేసుకోవాలనుకున్నట్లు తండ్రికి




చెప్పింది. కానీ ఇంతలోనే అతడు చనిపోయాడని.. ఆ బాధను తట్టుకోలేక పోతున్నాని తన గోడు వెళ్లబోసుకుంది. శ్రావణి ప్రేమ విషయం తెలిసి ఆమె తండ్రి ఎంతో బాధపడ్డాడు.ప్రియుడి మృతిని తట్టుకోలేని శ్రావణి.. బుధవారం ఇంట్లో తల్లిదండ్రులు లేని సమయం చూసి.. సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుంది. ఈ విషయాన్ని ఆమె తమ్ముడు గమనించి, తల్లికి చెప్పాడు. ఆమె వెంటనే ఇంటికి చేరుకుని, బలవంతంగా తలుపులు తెరిచి చూసింది. అప్పటికే అపస్మారక స్థితిలో ఉన్న శ్రావణిని గజ్వేల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆమెను పరీక్షించిన వైద్యులు.. అప్పటికే శ్రావణి మృతి చెందినట్లు ధృవీకరించారు. ఈ ఘటనపై శ్రావణి కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ప్రాణంగా పెంచుకున్న కుమార్తె.. ఇలా అర్ధంతారంగా చనిపోవడంతో ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తమ బిడ్డ మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నామని.. కానీ ప్రేమించిన వాడి కోసం తమకు ఇంత అన్యాయం చేస్తుందని అనుకోలేదని.. వాపోతున్నారు. మంచి సంబంధం చూసి పెళ్లి చేద్దామని భావిస్తే.. ఇంతలోనే ఇలాంటి నిర్ణయం తీసుకుని తమకు తీరని అన్యాయం చేసిందని ఆమె తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు

# ఏపీ ఆలయాల్లో సేవలు

# ఇంత దారుణమా

## - ఈవోలపై చంద్రబాబు ఆగ్రహం



**అమరావతి, సెప్టెంబర్ 04 (నిజాయితి) :**
ఏపీలోని ప్రధాన ఆలయాల్లో భక్తులకు అందుతున్న సేవలపై ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో అసంతృప్తి వ్యక్తమైంది. సర్వేలో విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో అందుతున్న సేవలపై భక్తులు ఎక్కువ అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో ఈ ఆలయం చివరి స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో ఆలయాల్లో నెలకొన్న పరిస్థితిపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పెనుగంచిప్రోలు ఆలయ ఈవోను తక్షణమే తొలగించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. భక్తులకు మెరుగైన సేవలు అందించకపోతే చర్యలు తప్పవని చెప్పారు.
ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన ఆలయాల్లో భక్తులకు సేవలు అంతంతమాత్రంగానే అందుతున్నట్లు తెలుస్తోంది. భక్తులకు మెరుగైన సేవలు అందించడంలో.. ఏపీలోని ప్రధాన, ముఖ్య ఆలయాల అధికారులు విఫలమవుతున్నారు. స్వయంగా ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో భక్తులు తమ అసంతృప్తిని తెలియజేశారు. చివరి స్థానంలో విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం నిలిచింది. దీంతో ఈవోలపై సీఎం చంద్రబాబు ఆగ్రహవం వ్యక్తం చేశారు. మంగళవారం ఆర్టీజీఎస్ నుంచి రివ్యూ మీటింగ్ జరిపినప్పుడు ఆలయాల అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈవోలతో సమీక్ష జరపాలని సీఎస్‌ను ఆదేశించారు.
ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు దేవాదాయశాఖ కార్యదర్శి హరిజవహర్‌లాల్, కమిషనర్ రామచంద్రమోహన్, ఏడు ప్రధాన ఆలయాలు, 14 ముఖ్య ఆలయాల ఈవోలతో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ బుధవారం సచివాలయంలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఆలయాల ఈవోల తీరుపై మండిపడ్డారు. ఇక భక్తుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమైనందున.. పెనుగంచిప్రోలు ఆలయ ఈవోను వెంటనే తొలగించాలని సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. అతడికి మరెక్కడా పోస్టింగ్ ఇవ్వొద్దని ఆదేశించినట్లు సమాచారం. ఈవోలంతా ఆలయాల్లో మెరుగైన సేవలు అందించి భక్తుల సంతృప్తి స్థాయిని 90 శాతానికి . లేదంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
కాగా, రాష్ట్రంలోని ఆలయాలకు వచ్చిన భక్తులకు ఫోన్లు చేసి ప్రభుత్వం అభిప్రాయాలు సేకరించింది. గత ఏడాది జూన్ నుంచి ఈ ఏడాది నవంబరు వరకు ఈ సర్వే చేశారు. అయితే అందులో సగటున 60- 70 శాతమే సేవలపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. కొన్ని ఆలయాల్లో ఇది 40-50 శాతమే మాత్రమే ఉంది. ప్రధాన ఆలయాల్లో శ్రీకాళహస్తి 72.7 శాతం సంతృప్తి స్థాయితో మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత స్థానాల్లో ద్వారకాతిరుమల (71.5 శాతం), శ్రీశైలం (70.4 శాతం), కాణిపాకం (70 శాతం), సింహాచలం (68.8 శాతం), అన్నవరం (67.8 శాతం) నిలిచాయి. అయితే విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి 66 శాతం సంతృప్తితో చివరి స్థానంలో నిలిచింది. ఉపకమిషనర్ కేడర్ కలిగిన 14 ముఖ్య ఆలయాల్లో.. 70.2 శాతంతో మోపిదేవి ఆలయం మొదటి స్థానంలో నిలివగా.. తో పెనుగంచిప్రోలు ఆఖరు స్థానంలో ఉంది. అందుకే ఈ ఆలయం ఈవోను తొలగించారు.
మరోవైపు, అన్ని ఆలయాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణలోనే హిండూ లెక్కింపు జరగాలని దేవాదాయ శాఖ ఆదేశాలు జారీ చేసింది. లెక్కించే సిబ్బంది డ్రెస్ కోడ్ ఉండాలని చెప్పింది. పోలీసులు, సెక్యూరిటీ గార్డులు, ఆలయ సిబ్బంది, భక్తుల సమక్షంలో హిండీ లెక్కింపు జరగాలని.. ఆఖరికి మరుగుదొడ్లకు వెళ్లే మార్గంలోనూ సీసీకెమెరాలు ఉండాలని చెప్పింది. హుండీ ఆదాయం లెక్కలను ధర్మకర్తల మండలి, స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులు, బ్యాంక్ అధికారులకు ముందే తెలియజేయాలని పేర్కొంది. లెక్కింపు ద్వారా వచ్చిన నగదు, బంగారం, వెండి వస్తువుల వివరాలన్నీ హుండీ రిజిస్టర్‌లో నమోదు చేయాలని.. నగదును బ్యాంకు ఖాతాలో, ఆభరణాలను ఫొటోలు తీసి, బ్యాంకు లాకరులో భద్రపరచాలని సర్క్యులర్‌లో పేర్కొంది.

# విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ గ్రామాల్లో

# అందుబాటులో ఉండాలి

**అచ్చంపేట, సెప్టెంబర్ 04 (నిజాయితి) :**
అచ్చంపేట సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లను గురువారం జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ దర్శించారు. గ్రామ స్థాయిలో బాధ్యతలు నిర్వహిస్తున్న విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ గ్రామాల్లో ఎళ్లపుడు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు.అచ్చంపేట సబ్ డివిజన్ పరిధిలోని అమ్రాబాద్, పదర, అచ్చంపేట, ఈగలపెంట పోలీస్ స్టేషన్లను సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో ఎన్నికల సరళి గురించి నామినేషన్ కేంద్రాలు(క్లస్టర్ల) వద్ద బందోబస్తు గురించి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకొని పలు సూచనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు, అదేవిధంగా రౌడీషీటర్ల వివరాలు తెలుసుకొని వారి కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమతమ గ్రామాల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు.సందర్శన సమయంలో పోలీస్ స్టేషన్ పరిశుభ్రత రికార్డుల నిర్వహణ సిబ్బంది క్రమశిక్షణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ సిబ్బందిని ప్రశంసించారు ప్రజల భద్రత శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.



## బస్సులు లేక యాత్రకుల అవస్థలు



**మల్దకల్, సెప్టెంబర్ 04 (నిజాయితి) :**ఉమ్మడి మమబూబ్ నగర్ జోగులాండ గద్వాల జిల్లా పరిధిలోని మల్దకల్ లోగల ప్రశిద్ధ వైష్ణవ క్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవవాలు, జాతరకు అత్యంత భక్తి శ్రద్ధలతో వెళ్తున్న యాత్రికులకు అవసరమైన బస్సులు లేక అవస్థలు పడుతున్నారు. యాత్రికులు స్వయంగావెళ్లిడిపోమేనేజర్‌దృష్టికితెచ్చినా సరైన సమాధానం ఇవ్వడం లేదని భక్తులు వాపోతున్నారు.

## బీజాపూర్ జిల్లాలో ఎదురుకాల్పులు

**- ఐదుగురు మావోలు మృతి..**



**షాద్‌నగర్, సెప్టెంబర్ 04 (నిజాయితి) :**
భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు. ఎదురుకాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి. ఘటనాస్థలంలో భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం.

## బోణీ కొట్టిన కాంగ్రెస్ బోల్తాపడిన బీఆర్ఎస్

**- నవాబ్ పేటలో 3 పంచాయితీలు ఏకగ్రీవం**



**నవాబ్‌పేట, సెప్టెంబర్ 04 (నిజాయితి) :**ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి నాయకత్వంలో పార్టీ సీనియర్ నాయకులు దుష్యంత్ రెడ్డి నేతృత్వంలో నవాబ్‌పేట మండల ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులకు పట్టం కట్టారు. నవాబ్‌పేట్ మండలం లోని దొడ్డిపల్లిలో వల్లూరి సువర్ణ , పుటోన్ పల్లి తండాలో కాట్రావత్ సంగీత, కాకర్జాల లో మాడభూషి రాజులను కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లుగా ఏకగ్రీవం చేసి పట్టంకట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గారు,దుష్యంత్ రెడ్డి గారు సర్పంచ్ గా ఏకగ్రీవమైన సర్పంచ్ లను అభినందించారు.

## మద్దిమడుగు ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు

**- భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన**
**- జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్**



**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 04 (నిజాయితి) :**నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట ప్రాంతం పదర మండలం నల్లమల అడవిలో ప్రసిద్ధి గాంచిన మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామి క్షేత్రంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన భద్రతా అంశాలను జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ గురువవారం క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మద్దిమడుగు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దిమడుగు ఆంజనేయస్వామి ఆశీస్సులు మన జిల్లా ప్రజలతో పాటు సుదూర ప్రాంతాల నుండి స్వామి వారి మొక్కు తీర్చుకుంటున్న భక్తుల కుటుంబాలు, మరియు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉంటాయని, అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రశాంత వాతావరణంలో గ్రామపంచాయతీ ఎలక్షన్స్ నిర్వహించుకుందామని జిల్లా ఎస్పీ కోరారు.

## ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామప్రజలకు ధన్యవాదాలు

**- రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చేతరాజు వెంకటేశ్వర్లు**

**తిప్పర్తి, సెప్టెంబర్ 04 (నిజాయితి) :**
నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం మర్రిగూడ గ్రామానికి చెందిన కుమ్మరి కులస్తుడు మారపాక నాగమణి కొండయ్య ను మర్రిగూడెం సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు తెలంగాణ కుమ్మరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చేతరాజు వెంకటేశ్వర్లు గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమించాలని, గ్రామస్తులు తమపై ఉంచిన నమ్మకాన్ని పూర్తిస్థాయిలో నిలబెట్టుకోవాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌కి ఆయన సూచన చేశారు.



# ఎన్నికల ఏర్పాట్లపై అధికారులకు శిక్షణ

**- నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు**

**- జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 04 (నిజాయితి) :**
జిల్లాలో స్వేచ్ఛా, నిష్పాక్షిక గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగేలా ఎన్నికల అధికారులు నిబద్ధతతో పనిచేయాలని, ఎలాంటి పొరపాటుకు తావివ్వకుండా పంచాయతీ ఎన్నికలను అత్యంత సమర్థవంతంగా పకడ్బందీగా నిర్వహించాలని, ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఎన్నికల డ్యూటీలో పనిచేసే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర ఎన్నికల అధికారులకు నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు.గురువారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు, నిర్వహణ, పోలింగ్ ప్రక్రియ, ఎంసీసీ అమలు, బ్యాలెట్ పత్రాల లెక్కింపు, తదితర అంశాలపై ప్రిసైడింగ్ మరియు సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులతో ఎన్నికల ప్రధాన ఏర్పాట్లు, ఇతర అంశాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారులు, ఎంపీడీవోల బాధ్యత అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఏ చిన్న తప్పిదం కూడా ప్రభావం చూపే అవకాశం ఉన్నందున, నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. బ్యాలెట్ పత్రాలతో ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సమక్షంలో ఎలాంటి అవరోధాలు లేకుండా ఎన్నికల నిర్వహణతో పాటు ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత సజావుగా నిర్వహించాలని, పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సిబ్బందికి మౌలిక వసతులను




అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.పోలింగ్ కేంద్రాల్లో శాంతి భద్రతల పరిరక్షణ, ఓటర్లకు అనుకూల వాతావరణం కల్పించడం, పోలింగ్ మెటీరియల్ సక్రమ వినియోగం, బ్యాలెట్ పత్రాల లెక్కింపు, సీల్ విధానం వంటి అంశాల్లో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా చోటు చేసుకోకూడదని, తప్పులు చేస్తే ఎవరిని ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించడం ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి అధికారి ప్రాథమిక బాధ్యత అని కలెక్టర్ గుర్తుచేశారు. ఏ చిన్న పొరపాట్లు జరిగిన ఎన్నికల నిబంధనల ప్రకారం అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల్లో తప్పనిసరిగా ఎన్నికల నియమ నిబంధనల మేరకు అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించాల్సి ఉంటుందని, ఎన్నికల నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.నాగర్‌కర్నూల్ జిల్లా గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, విధులు నిర్వహించే ఉపాధ్యాయులు, ఉద్యోగులు అత్యంత నిబద్ధతతో, బాధ్యతతో పనిచేయాలని జిల్లా సాధారణ పరిశీలకురాలు రాజ్యలక్ష్మి సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నియమాలు, నిబంధనలను ఖచ్చితంగా అనుసరిస్తూ ఎన్నికల నిర్వహణలో ఏ విధమైన లోపాలు చోటు చేసుకోకుండా ప్రతి అధికారి అప్రమత్తంగా ఉండాలని ఆమె ఆదేశించారు. ఎన్నికల నిర్వహణతో పాటు ఓట్ల లెక్కింపు ప్రక్రియను కూడా సజావుగా సాగించేలా అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రతి దశలో జాగ్రత్తలు పాటించడం ఎంతో కీలకమని పరిశీలకురాలు పేర్కొన్నారు.ఎన్నికల వ్యయ పరిశీలకులు భీమ్లా నాయక్ మాట్లాడుతూ సర్పంచులు, వార్డు సభ్యుల పదవులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల్లో చేస్తున్న వ్యయాలపై నిఘా పెట్టాలని సూచించారు. పంచాయతీరాజ్ చట్టం అభ్యర్థులకు నిర్ణీత వ్యయ పరిమితి విధించిందని, అది దాటితే చర్యలకు ఉపక్రమించాలని సూచించిందని ఆయన తెలిపారు జిల్లాలో 5,000కు మించి జనాభా గల గ్రామాల్లో సర్పంచి అభ్యర్థులు రూ.2.50 లక్షలు, వార్డు అభ్యర్థులు రూ.50 వేలుబీ 5,000 కంటే తక్కువ జనాభా ఉంటే సర్పంచి అభ్యర్థులు రూ.1.50 లక్షలు, వార్డు అభ్యర్థులు రూ.30 వేల వరకే వెచ్చించాలనే పరిమితిని అమలు చేయాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా నమోదు చేయాలని, నామినేషన్ దాఖలు నుంచే అభ్యర్థుల వ్యయాలను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన తెలిపారు.ఈ శిక్షణా తరగతుల్లో అదనపు కలెక్టర్ దేవ సహాయం, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, వివిధ శాఖల ఎన్నికల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కువ డబ్బులు ఇచ్చిన వారికే ఓటు వేస్తామన్న గ్రామస్థులు - కేసు నమోదు చేసిన పోలీసులు

గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) పక్కాగా అమలవుతున్న వేళ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ అక్రమంగా సమావేశం నిర్వహించిన 63 మంది గ్రామస్థులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా అక్బర్ పేట-భూంపల్లి మండలం తాళ్లపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.ఓటు వేయాలని కుల పెద్దలు, గ్రామస్థులు తీర్మానం : పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాళ్లపల్లిలో ఒకే సామాజిక వర్గానికి చెందిన ఐదుగురు అభ్యర్థులు (నీల ప్రభాకర్, గోపరి యాదగిరి, గోపరి కనకరాజు, గోపరి శ్రీకాంత్, వెల్పుల యేసు) సర్పంచి పదవికి పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న పెద్దమ్మ గుడి వద్ద కొంతమంది గ్రామస్థులు రహస్యంగా సమావేశమయ్యారు. గుడి నిర్మాణానికి ఎక్కువ డబ్బులు ఇచ్చే అభ్యర్థికే తమ కులస్తులందరూ ఓటు వేయాలని కుల పెద్దలు, గ్రామస్థులు తీర్మానం చేస్తుండగా, చర్చలు జరుపుతున్నట్లుగా పోలీసులకు సమాచారం అందింది. దీంతో అక్కడికి చేరుకున్న భూంపల్లి పోలీసులు సమావేశంలో పాల్గొన్న వారందరినీ స్థానిక స్టేషన్‌కు తరలించారు.గ్రామస్థులపై కేసు నమోదు చేస్తున్న పోలీసులుగ్రామస్థులపై కేసు నమోదు చేస్తున్న పోలీసులు %నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : ఎన్నికల నిబంధనలు (ఎంసీసీ) అమలులో ఉన్నప్పుడు అనుమతి లేకుండా సమావేశం నిర్వహించడం, ఓట్ల కోసం డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయడం, ప్రలోభాలకు గురి చేయడం వంటి చర్యలు ఎన్నికల ఉల్లంఘన కిందకు వస్తాయని పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఎస్సై హరీశ్ సుమోటాగా ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఇద్దరు కుల సంఘం నాయకులు, ఐదుగురు సర్పంచి అభ్యర్థులు, 56 మంది గ్రామస్తులతో సహా మొత్తం 63 మందిపై భూంపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసినా, నిబంధనలు ఉల్లంఘించినా కఠిన హెచ్చరించారు.గ్రామస్థులపై కేసు నమోదు చేస్తున్న పోలీసులుగ్రామస్థులపై కేసు నమోదు చేస్తున్న పోలీసులు (%పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు గుర్తుంచుకోవాల్సిన అంశాలు :పంచాయతీ ఎన్నికల్లో మతాలు, కులాలు, ప్రాంతల ప్రాతిపదికన ఓట్లు అడగకూడదు. ఫలానా వర్గానికి ఓటు వేయవద్దని చెప్పే హక్కు లేదు. ప్రచారానికి ప్రార్థనా మందిరాలను వేదికగా ఉపయోగించకూడదు. ఓటర్లకు డబ్బు, మద్యం, బహుమతులు, ఇతరత్రా లోబరచుకునే చర్యలు



చేపట్టద్దు.ఒక అభ్యర్థి ప్రజా జీవితానికి సంబంధంలేని వ్యక్తిగత విషయాలపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయకూడదు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ఏదేని రాజకీయ పార్టీ అభ్యర్థిగానీ, ఇతర ప్రధాన నేతలుగానీ గ్రామాల్లో విభేదాలు తీవ్రం చేయవద్దు. కులమతాలు, వర్గాల మధ్య విద్వేషాలు సృష్టించే కార్యక్రమాల్లో పాల్గొనకూడదుగ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్? భవనాలు, గోడలపై యజమానుల రాతపూర్వక అనుమ తి లేనిదే ఎన్నికల రాతలు రాయకూడదు. ఫ్లెక్సీలవంటివి కూడా కట్టకూడదు. ఒకరి పోస్టర్లను మరొకరు తొలగించకూడదు. ఫిర్యాదులు ఉన్నచోట అధికారుల సమక్షంలో రాతలను చెరిపివేయడం, ఫ్లెక్సీల తొలగింపు, జరిమానాలు వేయడం వంటివి చేపడతారుఅభ్యర్థులు ముద్రించే పోస్టర్లు, నమూనా బ్యాలెట్లు, కరపత్రాలు తదితరాలన్నింటిపై ప్రచురణకర్త పేరు, చిరునామా, సంఖ్య తప్పనిసరిగా ఉండాల్సిందే. ఒక అభ్యర్థి విజయావకాశాలను దెబ్బతీసేలా తప్పుడు ప్రకటనలు చేయకూడదు. సాంకేతికత పెరిగినందునా ఈసారి ఫిర్యాదులు పెరిగే అవకాశం ఉంది.ఎన్నికల్లో పోటీ చేసేవారు డిక్లరేషన్‌లో పూర్తి సమాచారం నింపాలి. అన్ని ధ్రువపత్రాలను సమర్పించాలి. ఇతరులు అభ్యంతరం చెప్పిన విషయాలను రిటర్నింగ్ అధికారి నోటీసు బోర్డుపై ప్రదర్శిస్తారు. నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ అనుమతించాలా? తిరస్కరించాలా? అనే అంశాన్ని నిర్ణయిస్తారు.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నిఘా బృందాలను ఏర్పాటు చేసింది. వ్యయ పరిశీలకుల బృందంతో పాటు వీడియో చిత్రీకరణ బృందం, ఫ్లయింగ్ స్క్వాడ్, మానిటరింగ్ కమిటీ, స్టాటిస్టికల్ సర్వైవలెన్స్ బృందాలు ఉంటాయి. అభ్యర్థులు నిబంధనలు అతిక్రమించవద్దు.

# ఈ గ్రామ పంచాయతీల్లో ఓటర్లంతా వలసల్లోనే - రప్పించేందుకు అభ్యర్థుల కసరత్తులు

**ఉమ్మడి మహబూబ్ నగర్ :** అంటేనే వలసలకు నెలవైన జిల్లాగా పేరుపొందింది. ఇక్కడి ప్రజలు ఎక్కువగా ఉపాధి కోసం హైదరాబాద్?, ముంబయి, పుణె నగరాలకు వెళ్తుంటారు. ముఖ్యమైన కార్యాలకో, పండుగలకో స్వగ్రామాలకు వచ్చి వెళ్తారు. ప్రస్తుతం పంచాయతీ ఎన్నికల దృష్ట్యా అభ్యర్థులు వలస వెళ్లిన వారిపై ప్రత్యేక దృష్టి సారించారు. జనాభా తక్కువగా ఉండే గిరిజన ప్రాంతాల్లో ప్రతీ ఓటు కీలకమే, దీంతో వారిని రప్పించడానికి సర్పంచ్ బరిలో నిలిచిన సభ్యులు తీవ్ర కసరత్తులు చేస్తున్నారు. జిల్లాలో 12 గిరిజన గ్రామ పంచాయతీలతో అత్యధికంగా మద్దూర్ మండలం మొదటి స్థానంలో ఉంది. తర్వాత ధన్వాడ మండలానిది ఆరు పంచాయతీలతో రెండో స్థానం. నారాయణపేట, మరికల్ మండలాల్లోనూ వరుసగా తర్వాతి స్థానాల్లో ఎక్కవగా గిరిజన పంచాయతీలు ఉన్నాయి.ఊరి పరిస్థితి ఇలా : ధన్వాడ మండలంలోని తోలగుట్ట తండా గ్రామంలో మొత్తం 876మంది ఓటర్లున్నారు. వారిలో 600మంది, అంటే 70శాతం మంది ప్రజలు పట్టణాలకు వలస వెళ్లారు. ఇళ్ల దగ్గర వృద్ధులు, చిన్న పిల్లలు మాత్రమే ఉంటారు. పంచాయతీ ఎన్నికల్లో నిలిచిన పోటీదారులు గెలవాలంటే వారిని గ్రామానికి రప్పించాలి. గత స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థి ఒక్కో జంటకు ముందుగానే రూ.1,000 అందజేసి పిలిపించాడు. ఆ విధంగా వలస వెళ్లిన వారి కోసమే రూ.3 లక్షల వరకు ఖర్చు చేశాడు. ప్రస్తుతం ఈ భారం మరింత పెరిగే వీలుంది. ఒక్క ఈ ఊరిదే కాదు. దాదాపు నారాయణపేట జిల్లాలో ప్రతి గిరిజన గ్రామ పంచాయతీలదీ ఇదే పరిస్థితి.ఓటర్లను రప్పించే ప్రక్రియ షురూ : ఇప్పటికే తొలి దశ ఎన్నికల నామినేషన్, ఉపసంహరణలు పూర్తయ్యాయి. ఇక బరిలో నిలిచే వారెవరో స్పష్టమైంది. దీంతో 11న జరిగే పోలింగ్?కు సర్వత్రా సిద్ధమవుతున్నారు. మద్దూరు మండలానికి మొదటి విడతలో ఎన్నికలు జరగాల్సి ఉండటంతో, అభ్యర్థులు వలస వెళ్లని ఓటర్లను రప్పించే పనిలో నిమగ్నమయ్యారు. ఇక ఈ నెల 14న జరిగే రెండో విడతలో ధన్వాడలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ మండలాల్లోని పంచాయతీ అభ్యర్థులు వలస ఓటర్లతో సంప్రదింపులు చేపడుతున్నారు. ఓటర్లు వస్తున్నారా?, అందుకు డబ్బులు పంపించాలా? అన్న విషయాలపై స్పష్టత ఏర్పరుచుకుంటున్నారు. అయితే, కొందరు ఓటర్లు వాహనాలను ఏర్పాటు చేసుకుని వచ్చి, ఓటేసి వెళ్లిపోతారని, వారికయ్యే ఖర్చును అభ్యర్థులు పంపించాలని తెలిపారని సమాచారం.గుంపు మేస్త్రీల ద్వారా : జిల్లాలో కేవలం గిరిజనులే కాదు, పలు గ్రామాలకు చెందిన ఎస్సీలు, ఇతర వెనుకబడిన జాతుల వారు కూడా వలస వెళ్లారు. అయితే అలా వెళ్లిన వారిలో స్వతంత్రంగా గానీ, లేదా గుంపు మేస్త్రీల వెంట వెళ్లినట్లయితే, వారితోనే పోటీలో ఉన్నజిల్లాలో ప్రతి గిరిజన గ్రామ పంచాయతీలదీ ఇదే జిల్లాలో ప్రతి గిరిజన గ్రామ పంచాయతీలదీ ఇదే అభ్యర్థులు టచ్‌లో ఉంటున్నారు. అయితే, ప్రస్తుతం ఇంకా గుర్తులు కేటాయింపు, ఉపసంహరణలు పూర్తి కాలేదు. అభ్యర్థులు, గుర్తుల ఖరారు కాగానే గ్రామ ఓటర్లందరికీ సమాచారం ఇస్తామని అభ్యర్థులు తెలుపుతున్నారు. వచ్చి వెళ్లేందుకు అయ్యే ఖర్చులు అందజేస్తామని చెబుతున్నారు. ఎన్నికల గడువు సమీపిస్తుండటంతో పోటీదారులు గెలిచేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తున్నారు. వలస వెళ్లిన వారి ఓట్ల కోసం పావులు కదుపుతున్నారు.

